సంపుటి :02 సంచిక :86 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

గురువారం 15, మే 2025

ఉష్ణోగ్రతలు

కనిష్టం : 27

గరిష్టం : 37

## ఫింగర్ ప్రింట్ విభాగం పాత్ర కీలకం



- నేరస్తులను పట్టుకోవడంపై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్
- సిబ్బందికి అత్యాధునిక పరికరాల అందజేత

05



- ఆది పూజలు చేసిన శ్రీమాధవానంద సరస్వతి
- ఏకశిలా సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్
- ఘనంగా పుష్కరాలు నిర్వహిస్తామన్న ముఖ్యమంత్రి
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు దంపతులు
- తొలిరోజు భారీగా తరలివచ్చిన భక్తులు

# పుష్కర స్నానం.. పుణ్యఫలం

02

### కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలకు అంకురార్పణ

చుట్టూ బొగ్గుబావులు.. ఎటు చూసినా ప్రకృతి రమణీయత.. గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల గలగలతో అలరారే భూపాలపల్లి జిల్లాలో మరో అద్భుతం ఆవిష్కృతమైంది. మహదేవపూర్ మండల పరిధిలోని కాళేశ్వరంలో గురువారం సరస్వతి పుష్కరాలకు అంకురార్పణ జరిగింది. పుష్కర స్నానం.. పుణ్యఫలం.. అని నమ్మే భక్తులు తొలిరోజు భారీగా కాళేశ్వరానికి తరలివచ్చారు. గురుడు బృహస్పతి మిథున రాశిలో ప్రవేశిస్తున్న సందర్భంలో విశ్వంలో ఉన్న సమస్త తీర్థాలు, మూడు కోట్ల దేవతలు అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి నదిలోకి ప్రవేశించాయని వేదపండితులు ప్రవచించారు. ఈ సమయంలో ఒక్కసారైన సరస్వతి నదిలో స్నానమాచరించాలని, తద్వారా సమస్త పాపాలు తొలగిపోయి, ఆయురారోగ్యాలు ప్రాప్తిస్తాయని ఉద్బోధించారు.

- అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి



## రెండో రాజధానిగా వరంగల్‌ను చేయటమే లక్ష్యం

- రాష్ట్ర అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ
- ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనానికి శంకుస్థాపన

03





## మెట్రో రైళ్లలో చార్జీల పెంపు

- కనీస ఛార్జి రూ.10 నుంచి రూ.12, గరిష్ఠ ఛార్జి రూ.60 నుంచి రూ.75కు
- ఎల్లుండి నుంచే పెరిగిన చార్జీల అమలు

03

హైదరాబాద్ మెట్రో రైళ్లలో పెరిగిన ఛార్జీలు ఈనెల 17 నుంచి అమలులోకి రానున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. మెట్రో రైలు కనీస ఛార్జి రూ.10 నుంచి రూ.12కు పెంచారు. అంటే రూ.2 పెరిగింది. గరిష్ఠ ఛార్జి రూ.60 నుంచి రూ.75కు పెరిగింది. అంటే రూ.15 పెంచినట్లు హైదరాబాద్ మెట్రో రైల్ ప్రకటించింది. మెట్రో ఛార్జీలు మొదటి 2 స్టాపుల వరకు రూ.12 ఛార్జి, 2 నుంచి 4 స్టాపుల వరకు రూ.18 ఛార్జి, 4 నుంచి 6 స్టాపుల వరకు రూ.30 ఛార్జి, 6 నుంచి 9 స్టాపుల వరకు రూ.40 ఛార్జి, 9 నుంచి 12 స్టాపుల వరకు రూ.50 ఛార్జి, 12 నుంచి 15 స్టాపుల వరకు రూ.55 ఛార్జి,15 నుంచి 18 స్టాపుల వరకు రూ.60 ఛార్జి, 18 నుంచి 21 స్టాపుల వరకు రూ.66 ఛార్జి, 21 నుంచి 24 స్టాపుల వరకు రూ.70 ఛార్జిగా సంస్థ వెల్లడించింది. -అక్షరదర్బార్, హైదరాబాద్



## ప్రొటోకాల్ రగడ!

- సరస్వతి పుష్కరాల ఫ్లెక్సీల్లో ఎంపీ ఫొటో లేదని అనుచరుల నిరసన
- అవమానపరచడమేనని కాళేశ్వరం వద్ద ప్లకార్డుల ప్రదర్శన
- ప్రొటోకాల్ పాటించడం లేదని ఎంపీ వంశీకృష్ణ అసంతృప్తి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు దూరంగా ఎంపీ
- అధికార పార్టీలో చర్చనీయమైన అంతర్గత వర్గ పోరు

04



# కాంగ్రెస్ పార్టీయే నా గ్రూపు

- కార్యకర్తల కష్టాన్ని మరిచిపోను
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

అక్షరదర్బార్, వర్ధన్నపేట: ప్రజల రుణం, కార్యకర్తల కష్టాన్ని మరిచిపోనని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. నియోజకవర్గంలో రాబోయే కాంగ్రెస్ పార్టీ కమిటీ కమిట్మెంట్ తో పని చేసే నాయకత్వాన్ని ప్రోత్సహించాలని, కాంగ్రెస్ పార్టీయే నా గ్రూపు అని ఆయన పేర్కొన్నారు. గురువారం వర్ధన్నపేట పట్టణంలోని ఏబీఎస్ గార్డెన్స్ లో వర్ధన్నపేట టౌన్, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలు, 3, 14, 43 డివిజన్ల పార్టీ కార్యకర్తల సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సమర్థ నాయకత్వం ద్వారానే పార్టీ బలోపేతం అవుతుందని, ప్రజలకు, కార్యకర్తలకు సేవ చేసే నాయకత్వాన్ని ఎంపిక చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పదవైనా, ప్రజా ప్రతినిధి పదవి అయినా పార్టీకి, ప్రజలకు సేవ చేయాలని బాధ్యతగా నిర్వహించే నాయకత్వాన్ని ప్రోత్సహించాలని సూచించారు. పార్టీలో గ్రూపులు పెట్టవద్దని, కష్టపడ్డ కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని చెప్పారు. 2017 కు ముందు నుంచి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారినే బ్లాక్, మండల, వార్డు, గ్రామ అధ్యక్షులుగా ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. టీపీసీసీ అబ్జర్వర్స్ అమర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, డీసీసీబీ చైర్మన్ రవీందర్ రావు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.







# పుష్కర స్నానం.. పుణ్యఫలం

- కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలకు అంకురార్పణ
- ఆది పూజలు చేసిన శ్రీమాధవానంద సరస్వతి
- ఏకశిలా సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి
- ఘనంగా పుష్కరాలు నిర్వహిస్తాం : ముఖ్యమంత్రి
- పూజల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు దంపతులు
- తొలిరోజు భారీగా తరలివచ్చిన భక్తులు

**చుట్టూ బొగ్గుబావులు.. ఎటు చూసినా ప్రకృతి రమణీయత.. గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల గలగలతో అలరారే భూపాలపల్లి జిల్లాలో మరో అద్భుతం ఆవిష్కృతమైంది. మహదేవపూర్ మండల పరిధిలోని కాళేశ్వరంలో గురువారం సరస్వతి పుష్కరాలకు అంకురార్పణ జరిగింది. పుష్కర స్నానం.. పుణ్యఫలం.. అని నమ్మే భక్తులు తొలిరోజు భారీగా కాళేశ్వరానికి తరలివచ్చారు. గురుడు బృహస్పతి మిథున రాశిలో ప్రవేశిస్తున్న సందర్భంలో విశ్వంలో ఉన్న సమస్త తీర్థాలు, మూడు కోట్ల దేవతలు అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి నదిలోకి ప్రవేశించాయని వేదపండితులు ప్రవచించారు. ఈ సమయంలో ఒక్కసారైన సరస్వతి నదిలో స్నారమాచరించాలని, తద్వారా సమస్త పాపాలు తొలగిపోయి, ఆయురారోగ్యాలు ప్రాప్తిస్తాయని ఉద్బోధించారు.**

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి:
అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని కాళేశ్వర పుణ్యక్షేత్రంలో గోదావరి, ప్రాణహిత నదులు కలిసిన చోట అంతర్వాహినిగా సరస్వతి నది ఉద్భవించిన ప్రాంతంలో గురువారం ఉదయం 5.44 గంటలకు సరస్వతి పుష్కరాలు ప్రారంభమయ్యాయి. శ్రీగురు మదనాంద సరస్వతి పీఠాధిపతి శ్రీమాధవానంద సరస్వతి పుష్కరాలకు అంకురార్పణ చేశారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఆయన సతీమణీ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, హై కోర్టు న్యాయమూర్తి సూరపల్లి నంద, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డిలతో పాటు పలువురు ప్రముఖులు త్రివేణి సంగమ క్షేత్రంలో సరస్వతి పుష్కర వేడుక ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. విఘ్నాధిపతి అయిన విఘ్నేశ్వరునికి తొలి పూజలు చేసిన తరువాత సరస్వతి నది పుష్కర మహోత్సవ వేడుకలకు అంకురార్పరణ చేశారు.

## - భక్తులకు సకల సౌకర్యాలు : శ్రీధర్ బాబు

పుష్కరిణి వద్ద మంత్రి శ్రీధర్‌బాబు దంపతులు ముక్తీశ్వరుడి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా యంత్రాంగం గత కొన్ని రోజులుగా అవిశ్రాంతంగా శ్రమించి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పుష్కర స్నానాలు ఆచరించి చదువుల తల్లి సరస్వతి మాతా అశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. మంత్రి వెంట కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణరావు, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరపల్లి నంద ఉన్నారు. తొలిరోజు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. త్రివేణీ సంగమంలో పుణ్య స్నాణమాచరించారు. భక్తులు రుసుము చెల్లించి బస చేసేందుకు వీలుగా అధికారులు తాత్కాలికంగా టెంట్లు ఏర్పాట్లు చేశారు.

## - కాళేశ్వరం ప్రత్యేకతలు ఇవీ..

కాళేశ్వరం తెలంగాణలో దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. శ్రీకాళేశ్వర- ముక్తీశ్వర స్వామి కొలువైన ఈ క్షేత్రం దేశంలో ఎక్కడా లేని విధంగా పలు ప్రత్యేకతలను కలిగి ఉంది. దక్షిణ భారతదేశంలో ఎక్కడా లేని విధంగా కాళేశ్వరం అంతర్వాహినిగా సరస్వతీ నదిని కలిగి ఉంది. ప్రస్తుతం ఈ నదీ పుష్కరాలు జరుగుతున్నాయి. కాళేశ్వర ఆలయంలో ఒకే పానవట్టంపై యముడు, శివుడు కొలువయ్యారు. దేశంలో ఈ ప్రత్యేకత కలిగిన ఆలయం ఇదొక్కటే.. ఉత్తర భారతదేశంలో ప్రయాగ్‌రాజ్ వద్ద త్రివేణి సంగమం ఏవిధంగా ఉందో.. ఇక్కడ గోదావరి, ప్రాణహిత, సరస్వతీ నదులు సంగమంగా ఏర్పడుతాయి. కాళేశ్వరాలయం గర్భగుడి నాలుగు ద్వారాలు కలిగి ఉంటుంది. ఆలయంలో నాలుగు రాజగోపురాలు, నాలుగు నంది విగ్రహాలు ఉంటాయి. వార్ధా, వైన్ గంగలు ఉపనదులుగా ప్రాణహితలో కలుస్తాయి.. అలా మూడు నదుల కలయికగా ఉన్న ప్రాణహిత.. కాళేశ్వరం వద్ద గోదావరి, సరస్వతీ నదుల్లో కలుస్తుంది. కాళేశ్వరంలో ఆరు ముఖాలు కలిగిన సుబ్రహ్మణ్య స్వామి విగ్రహం ప్రత్యేకం. ఇక్కడ ప్రతి మంగళ వారం కాలసర్ప, రాహుకేతువుల పూజలు జరుగుతాయి.. కోణార్క్, అరసవెల్లి మాదిరిగానే కాళేశ్వరంలో సూర్యదేవాలయం ఉంది. ఈ సూర్యవిగ్రహం సప్త అశ్వాలు కలిగి ఉంటుంది. కాళేశ్వరంలో అష్ట తీర్థాలు ప్రాచుర్యం పొందాయి. జ్ఞాన, వాయస(పక్షి), నృసింహ, చిత్సుక, బ్రహ్మ, హనుమ, వ్యాస, సంగమ తీర్థాలు కలిగి ఉన్నట్లు పురాణాల్లో పేర్కొన్నారు. కాళేశ్వరంలో నవగ్రహాల విగ్రహాలు ఉంటాయి. ఇక్కడ నిర్వహించే నవగ్రహ పూజలకు వచ్చే భక్తులు వారి శనిపీడను నియంత్రించుకుంటారని ప్రతీతి. కాళేశ్వరంలో దశావతారం కలిగిన విష్ణుమూర్తి ప్రాకారంలో వెలిసి ఉన్నారు. ప్రతి భక్తుడు ఈ పూర్వ విగ్రహాన్ని దర్శించుకుంటారు. కాళేశ్వరంలో కొలువైన ద్విలింగాలలో ఒకటైన ముక్తీశ్వరుడు ఏకదశ రుద్ర స్వరూపంగా కొలుస్తారు.

## ఘనంగా నిర్వహిస్తాం : సీఎం రేవంత్

**సాయంత్రం 4.30 గంటలకు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరం చేరుకున్నారు. త్రివేణి సంగమం వద్ద వేద పండితులు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. సీఎం పుష్కర స్నానమాచరించి, శ్రీకాళేశ్వర, ముక్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అభిషేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం 17 అడుగుల ఏకశిలా సరస్వతిదేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. తర్వాత భక్తుల వసతి కోసం నిర్మించిన 86 గదుల సముదాయాన్ని ప్రారంభించారు. సరస్వతి ఘాట్ లో సరస్వతీ నవ రత్నమాల హారతి దర్శనం చేసుకున్నారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఈ నెల 26 వరకు జరుగనున్న పుష్కరాలను ఘనంగా నిర్వహిస్తామని వెల్లడించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచాచరు. కాళేశ్వర క్షేత్రంలో నిర్వహిస్తున్న పుష్కరాల్లో పాల్గొన్న తొలి సీఎం రేవంత్‌రెడ్డి కావడం విశేషం. ఈ నెల 26 వరకు సరస్వతి నది పుష్కరాలు కొనసాగనున్నాయి. రోజుకో పీఠాధిపతి చొప్పున పుష్కర స్నానమాచరించనున్నారు. రోజుకు లక్ష నుంచి లక్షన్నర మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. జ్ఞాన సరస్వతి ఘాట్ దగ్గర వీఐపీలకు ఏర్పాట్లు జరిగాయి. అర్చకులు ప్రతిరోజూ సరస్వతి ఘాట్‌లో సాయంత్రం 6.45 నుంచి 7.35 గంటల వరకు సరస్వతి నవరత్న మాల హారతి కార్యక్రమం చేపట్టనున్నారు. భక్తుల వినోదం కోసం కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనున్నారు.**







## నిరుపేదలకు డబుల్ బెడ్రూం
# ఇండ్లు ఇవ్వాలి

**సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా**

అక్షర దర్బార్, తొర్రూరు : అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ. యాకుబ్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మార్క సాంబయ్యలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డుకు వెళ్లే మార్గంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నిర్మించిన 240 డబుల్ బెడ్రూం ఇండ్లను నిరుపేదలకు ఇవ్వాలని సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ... అర్హులైన నిరుపేదల కోసం 240 డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించి ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు తన మేనిఫెస్టో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను తక్షణమే పేదలకు పంపిణి చేస్తామని హామీ ఇచ్చి 18 నెలలు అవుతున్నప్పటికి నిరుపేదలకు పంచకుండా చోద్యం చూడడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అర్హులైన నిరుపేదలను గుర్తించి డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణి చేయాలని కోరారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు డోనుక దర్గయ్య, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు రవి మరియు నిరుపేదలు పాల్గొన్నారు.







## రెండో రాజధానిగా
# వరంగల్

- రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనానికి శంఖుస్థాపన

### అదే మా ప్రధాన లక్ష్యం

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ లోని కృష్ణ కాలనీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డా సత్య శారదలతో కలసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సుమారు ఏడు దశాబ్దాల క్రితం బాలికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రభుత్వ మహిళా కళాశాలగా మంచి గుర్తింపు ఉన్న కృష్ణ కాలేజీ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవన నిర్మాణానికి అరబిందో ఫార్మా కంపెనీ ముందుకు వచ్చి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద సుమారు రూ.5 కోట్లతో మూడు అంతస్తుల్లో 15 తరగతి గతులతో పాటు 60 టాయిలెట్లను నిర్మిస్తున్నందుకు వారిని మంత్రి అభినందించారు. దీనితోపాటు ప్రభుత్వ పాఠశాలను సుమారు రూ.కోటిన్నరతో సీఎస్ ఆర్ కింద ప్రభుత్వ పాఠశాల నిర్మాణం త్వరలో చేపడతామని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల భవనానికి అవసరమగు మరమ్మత్తుల కొరకు తన నిధులు కేటాయిస్తానని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో వరంగల్ ను రెండవ రాజధానిగా చేయుటకు కృత నిశ్చయంతో ముందుకెళుతున్నట్టు తెలిపారు. బల్దియా ఆధ్వర్యంలో శాశ్వతంగా డ్రైన్ నిర్మాణం చేపడతామని నగర మేయర్ ప్రకటించడం పట్ల మంత్రి అభినందించారు.

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ.. కృష్ణా కాలనీ కళాశాల పునర్ వైభవానికి కృషి చేస్తున్న మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవ చూపి అరవిందో ఫార్మా వారితో పలుమార్లు సంప్రదించడం వల్ల ఈరోజు సీఎస్ఆర్ కింద రూ.ఐదు కోట్లతో కళాశాల భవనం నిర్మించడం సాధ్యమైందని అన్నారు. అనంతరం పదవ తరగతిలో రాష్ట్రంలో ద్వితీయ ర్యాంక్ సాధించిన విద్యార్థిని మంత్రి, మేయర్, కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు చింతాకుల అనిల్ కుమార్, కావేటి కవిత, బస్వరాజు కుమారస్వామి, సురేష్ జోషి, అరబిందో ఫార్మా డైరెక్టర్ సదానంద రెడ్డి, జిల్లావిద్యాధికారి జ్ఞానేశ్వర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, కళాశాల ప్రిన్సిపల్ శరదృతి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక పరిపుష్టితోనే
# అభివృద్ధి సాధ్యం

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- రెడ్డి మహిళ పరపతి సంఘం భవనానికి భూమి పూజ

అక్షరదర్బార్,నర్సంపేట : మహిళల ఆర్థిక పరిపుష్టితోనే అభివృద్ధి సాధ్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం నర్సంపేట పట్టణంలో రెడ్డి మహిళ పరపతి సంఘం భవనాన నిర్మాణంకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా పరపతి సంఘం లావాదేవీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుటుంబాలు ఆర్థిక పరిపుష్టిత పొందాలంటే మహిళలు చైతన్యవంతులై ఆర్థికంగా పురోగతిని సాధించాలన్నారు.మహిళలు సంఘులుగా ఏర్పడి పరిశ్రమలను స్థాపించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## సమ్మెను జయప్రదం చేయాలి

ఏఐఎఫ్టీయూ న్యూ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశ్

అక్షర దర్బార్, నర్సంపేట : ఈనెల 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని దేశప ఐ ఎఫ్ టీ యు న్యూ రాష్ట్ర అధ్యక్షులు మోడెమ్ మల్లేశ్ కోరారు. గురువారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో బైక్ ర్యాలి నిర్వహించారు. కార్యక్రమంలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు గోనె యువరాజు,కొల్లూరి లక్ష్మీనారాయణ, ఎలకంటి రాజేందర్,మునేశ్వర్,సాగర్,రైతుకూలీ సంఘం నాయకులు,పైడి,భూమా అశోక్, బొర్రా ఆనంద్, కడారి సురేష్, మల్లన్న, జనార్ధన్, రమేష్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం గోపాలపురం గ్రామానికి చెందిన తిప్పని లక్ష్మి, తీర్థాల సుస్మిత లకు గురువారం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి విడుదలైన రూ.52వేల చెక్కులను చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్ అందజేశారు. కార్యక్రమం లోపిఎసియస్



మాజీ వైస్ చైర్మెన్ ఏరుకొండ గణపతి గ్రామ శాఖ అధ్యక్షులు నీలం కుమార స్వామి, తాటికంటి మల్లయ్య, చెవుల రమేశ్, సంపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో రైళ్లలో చార్జీల పెంపు

- కనీస ఛార్జి రూ.10 నుంచి రూ.12, గరిష్ట ఛార్జి రూ.60 నుంచి రూ.75కు
- ఎల్లుండి నుంచే పెరిగిన చార్జీల అమలు

అక్షరదర్బార్, హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైళ్లలో పెరిగిన ఛార్జీలు ఈనెల 17 నుంచి అమలులోకి రానున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. మెట్రో రైలు కనీస ఛార్జి రూ.10 నుంచి రూ.12కు పెంచారు. అంటే రూ.2 పెరిగింది. గరిష్ఠ ఛార్జి రూ.60 నుంచి రూ.75కు పెరిగింది. అంటే రూ.15 పెంచినట్లు హైదరాబాద్ మెట్రో రైల్ ప్రకటించింది. మెట్రో ఛార్జీలు మొదటి 2 స్టాపుల వరకు రూ.12 ఛార్జి, 2 నుంచి 4 స్టాపుల వరకు రూ.18 ఛార్జి, 4 నుంచి 6 స్టాపుల వరకు రూ.30 ఛార్జి, 6 నుంచి 9 స్టాపుల వరకు రూ.40 ఛార్జి, 9 నుంచి 12 స్టాపుల వరకు రూ.50 ఛార్జి, 12 నుంచి 15 స్టాపుల వరకు రూ.55 ఛార్జి,15 నుంచి 18 స్టాపుల వరకు రూ.60 ఛార్జి, 18 నుంచి 21 స్టాపుల వరకు రూ.66 ఛార్జి, 21 నుంచి 24 స్టాపుల వరకు రూ.70 ఛార్జిగా సంస్థ వెల్లడించింది.





## 50 వ సారి
# రక్తదానం

- ఆదర్శంగా నిలుస్తున్న అమ్మ అశోక్

అక్షర దర్బార్, పరకాల : తొర్రూరు గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ కు హనుమకొండలోని అజరా హాస్పిటల్ లో కాలు సర్జరీ అవ్వడంతో అత్యవసరంగా రక్తం అవసరమని డాక్టర్లు చెప్పడంతో శాయంపేట మండలం పెద్దకొడపాక గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు అమ్మ అశోక్ రక్తదానం చేశారు. ఇప్పటివరకు 50 మందికి రక్తదానం చేసి ఎందరివో ప్రాణాలు నిలబెట్టిన అమ్మ అశోక్ ను పలువురు అభినందించారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత..

అక్షర దర్బార్ మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తు న్నారనే సమాచారంతో మొగుళ్ళ పల్లి పోలీసులు రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తీసుకు వెళ్లినట్లు తెలిసింది ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు మొగుళ్ళ పల్లి ఎస్సై ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిసింది.

# త్వరలో లైసెన్స్ డ్ సర్వేయర్లు

- 17వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

అక్షర దర్బార్, హైదరాబాద్ : రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు, భూ లావాదేవీలను సమర్థవం తమైన, పారదర్శకంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతున్న లైసెన్స్డ్ సర్వేయర్ విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా 5 వేల మంది లైసెన్స్డ్ సర్వేయర్లను తీసుకోబో తున్నామని వెల్లడించారు. దీని కోసమే ఈ నెల 17 వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. అర్హులైన వారిని ఎంపిక చేసి తెలంగాణ సర్వే శిక్షణా అకాడమీలో శిక్షణ ఇస్తామన్నారు. ప్రస్తుతం కర్ణాటకలో 6 వేల మంది లైసెన్స్డ్ సర్వేయర్లు, 4 వేల మంది ప్రభుత్వ సర్వేయర్లు సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో లైసెన్స్డ్ సర్వేయర్‌కు నెలకు సగటున 23 దరఖాస్తులు వస్తాయన్నారు. దీని ద్వారా అతనికి నెలకు రూ.25 వేల నుంచి రూ.30వేల ఆదాయం వస్తుందని తెలిపారు.





- సరస్వతి పుష్కరాల ఫ్లెక్సీల్లో ఎంపీ ఫోటో లేదని అనుచరుల నిరసన
- అవమానపరచడమేనని కాళేశ్వరం వద్ద ప్లకార్డుల ప్రదర్శన
- ప్రొటోకాల్ పాటించడం లేదని ఎంపీ వంశీకృష్ణ అసంతృప్తి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు దూరంగా ఎంపీ
- అధికార పార్టీలో చర్చనీయమైన అంతర్గత వర్గ పోరు

# ప్రొటోకాల్ రగడ!

**అక్షరదర్బార్, కాళేశ్వరం:**

అధికార పార్టీలో కొందరు ముఖ్య నేతల మధ్య అంతర్గత పోరు నడుస్తోంది. విభేదాలు రోజురోజుకీ ముదిరి వైరం పెరుగుతుంది. తాజాగా పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఇది స్పష్టంగా కనబడుతుంది. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అసంతృప్తితో రగిలిపోతున్నట్లు తెలిసింది. తన పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఎంపీగా తనకు అవమానం జరుగుతుందని, అధికారులు కనీసం ప్రోటోకాల్ కూడా పాటించడం లేదని ఆయన కుమి లిపోతున్నట్లు సమాచారం. అంతేకాదు ఎంపీ వంశీకృష్ణ అనుచరులు తమ ఎంపీ పట్ల ప్రభుత్వ అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని నిరసన వ్యక్తం చేస్తున్నారు. గురువారం పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని మహాదేవపూర్ మండలం కాళేశ్వరం వద్ద గురువారం సరస్వతి గోదావరి పుష్కరాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ తదితరులు హాజర య్యారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొని పుష్కర స్నానం ఆచరించారు. పూజలు నిర్వహించారు.

అయితే సరస్వతి గోదావరి పుష్కరాలను పురస్కరిం చుకొని భూపాలపల్లి జిల్లా కాటారం, మహాదేవపూర్, కాళేశ్వరం వద్ద దేవాదాయ శాఖ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో స్థానిక ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫోటో లేదని ఆయన అనుచరులు కాళేశ్వరం వద్ద పుష్కరాల వద్ద ఇవాళ ప్లకార్డులతో నిరసన వెలిబుచ్చారు. ఎంపీ వంశీకృష్ణకు అవమానం జరిగిందని, ఫ్లెక్సీల్లో ఫోటో పెట్టకుండా ఎంపీ గడ్డం వంశీకృష్ణను అవమానపరి చారని, అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని పేర్కొన్నారు. ఈ ఘటన కాంగ్రెస్ పార్టీలో చర్చనీ యాంశమైంది. అంతేకాదు కాళేశ్వరం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు స్థానిక ఎంపీ అయిన గడ్డ వంశీకృష్ణ హాజరు కాకుండా దూరంగా ఉండటం కూడా పార్టీలో తీవ్ర చర్చకు దారి తీసింది. దీంతో కాంగ్రెస్ పార్టీలో ముఖ్య నేతల మధ్య విభేదాలు ఉన్నాయనే విషయం మరోసారి బయటప డింది. ఇటీవల కాలంగా తనకు ఎదురైన ఘటనలతో పాటు అధికారులు కనీసం తన పట్ల ప్రోటోకాల్ పాటించడం లేదని ఎంపీ అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. ఇదంతా కావాలనే జరుగుతుందని ఆయన భావిస్తున్నట్లు సమాచారం.

# అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు

- 25న యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్ష
- జిల్లా పరిధిలో 10 పరీక్షా కేంద్రాలు
- పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు
- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



అక్షరదర్బార్, హనుమకొండ: యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్- 2025 నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పక డ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. గురువారం హను మకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో మే 25న జరగనున్న యూపీఎస్సీ సివిల్ సర్వీస్ పరీక్ష నిర్వ హణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారు లతో సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కోసం హనుమకొండ జిల్లా పరిధిలో 10 పరీక్షా కేంద్రాలను కేటాయించడం జరిగింద న్నారు. పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను 4,141 మంది అభ్యర్థులు రాయను న్నట్లు పేర్కొన్నారు. ఈ పరీక్ష రెండు సెషన్లలో ఉంటుందన్నారు.
మొదటి సెషన్ పరీక్ష మే 25న ఉదయం 9:30 నుంచి 11:30 గంటల వరకు, రెండో సెషన్ లో పరీక్ష మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఉంటుందన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు కేటా యించబడిన పరీక్షా కేంద్రాలకు 30 నిమిషాల ముందుగానే చేరుకోవాలన్నారు. ఉదయం 9 తర్వాత, మధ్యాహ్నం 2 గంటల తర్వాత పరీక్ష కేంద్రం లోనికి అనుమతించరని పేర్కొన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో పాటు అందులో పేర్కొన్న గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక కార్డును వెంట తెచ్చుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రా నిక్ పరికరాలు అనుమతించబడవన్నారు. యుపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్షలు ఉన్న దృష్ట్యా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉదయం 6 గంటల నుంచి పరీక్ష పూర్తయ్యే వరకు అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టూ ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలన్నారు. పరీక్ష నిర్వహించే రోజున ఆర్టీసీ బస్సులు ఉదయం 7 గంటల నుండి ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు. కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్, ఏసీపీ దేవేందర్ రెడ్డి, డీఈఓ వాసంతి, టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు పాల్గొన్నారు.

# తొర్రూరు మున్సిపల్ కార్యాలయానికి తాళం

## పెండింగ్ బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్ నిరసన



అక్షర దర్బార్, తొర్రూరు: పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదంటూ సౌండ్స్, డెక రేషన్ కాంట్రాక్టర్ స్థానిక మున్సిపల్ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపిన ఘటన గురువారం డివిజన్ కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... తొర్రూరు పట్టణానికి చెందిన జలగం శంకర్ సౌండ్స్ డెకరేషన్, కాంట్రాక్టర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మున్సిపాలిటీలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమాలకు గత నాలుగే ళ్లుగా సౌండ్స్, డెకరేషన్ పనులు చేపట్టాడు. దాదాపు 16 లక్షల పైచిలుకు పనులు చేశాడు. సదరు పనులకు నాలుగు సంవత్సరా లుగా బిల్లులు రాకపోవడంతో ఆందోళన చెందిన కాంట్రాక్టర్ మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్ళగా అధికారులు ఎవరూ లేక పోవడంతో తాళం వేసి నిరసన తెలిపాడు. తనకు బిల్లులు చెల్లిం చేంతవరకు మున్సిపాలిటీ కార్యాలయంలో ఆందోళన కొనసాగిస్తా నని బాధితుడు తెలిపారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ ను వివరణ కోరగా.... ఈ విషయంపై తనకు ఎలాంటి సమాచారం లేదని, సదర్ కాంట్రాక్టర్ తనని ఎప్పుడు సంప్రదించలేదని పేర్కొన్నారు.



# ఉచిత ఆరోగ్య శిబిరం

అక్షర దర్బార్, పరకాల : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమ కొండ ఆధ్వర్యంలో గురువారం దామెర మండలంలోని లాదెళ్ల రూరల్ హెల్త్ సెంటర్ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్, పాలకవర్గం మాట్లాడుతూ గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం ద్వారా 100 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేసినట్లు తెలిపారు. శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డాక్టర్ జె.కిషన్ రావు, డాక్టర్ మొహమ్మద్ తయార్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, ఎ.గంగాధర్, కె.జగదీశ్వర్, శ్రీకాంత్, నర్సింహాచారి, పోషాలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి.మొగుళ్ళ పల్లి మండలం, గుడిపాడ్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ గురువారం అనారోగ్య కారణాలతో మృతిచెందగా భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి మృతిని కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు గండ్ర వెంట చిట్యాల మాజీ వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడారి రమేష్ యాదవ్ తదితర నాయకులు ఉన్నారు,



# ప్రతి కాలనీకి రోడ్డు

- ప్రతి డివిజన్ లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తా
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ప్రతి కాలనీలో ప్రత్యేకంగా అభివృద్ధి చేపడుతానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం 10వ డివిజన్ కాపువాడ పీటీసీ పాఠశాల ఆవరణలో 15వ ఆర్థిక సంఘ నిధులు రూ. 25 లక్షలతో అంతర్గత రోడ్డు నిర్మాణం కోసం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తనాజీ వాకాడేతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. శిథిలావస్థలో ఉన్న పాత భవనాన్ని కూల్చి వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రతి బస్తీ, కాలనీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, సైడ్ డ్రైన్, అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ నాసిమ్ జాన్, డివిజన్ అధ్యక్షుడు కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మామిడిశెట్టి సతీష్, పల్లం రమేష్, బొంత రామకృష్ణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఫింగర్ ప్రింట్ విభాగం పాత్ర కీలకం

- నేరస్తులను పట్టుకోవడంపై వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్
- సిబ్బందికి అత్యాధునిక పరికరాల అందజేత



అక్షరదర్బార్, హనుమకొండ: సంఘటన జరిగిన ప్రదేశంలో నేరస్థుల అనవాళ్ళను గుర్తించి వారిని పట్టుకొవడంలో ఫింగర్ ప్రింట్ విభాగం కీలకంగా పనిచేస్తుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. రాష్ట్ర ఫింగర్ ప్రింట్ విభాగం మంజూరు చేసిన అత్యాధునిక పరికరాలను ఆయన వరంగల్ స్టేషన్ సిబ్బందికి గురువారం అందజేశారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణ ఫింగర్ ప్రింట్ విభాగం అధ్వర్యంలో నూతనంగా ఆటోమెటెడ్ మల్టీమోడల్ ఫ్రింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం పరిజ్ఞానాన్ని వినియోగించుకొని వేలి ముద్రలతో పాటు నిందితులకు సంబందించిన కంటి కనుపాపలు, ముఖాలతో పాటు పాదముద్రలను సేకరించి నూతన పరిజ్ఞానం ద్వారా వీటిని భద్రపర్చడం జరుగుతుందని సీపీ చెప్పారు. ఇందుకోసం ఫింగర్ ప్రింట్ విభాగం మొదట విడతగా తొమ్మిది పోలీసు స్టేషన్లకు జారీచేసిన పరికరాలను తన చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి అందజేశారు. ఈ నూతన టెక్నాలజీ వినియోగంపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఫింగర్ ప్రింట్ అధికారులు సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా నూతనంగా అందుబాటులోకి తీసుకవచ్చిన టెక్నాలజీని వినియోగించాలని, స్టేషన్ అధికారులు సేకరించిన సమాచారం ద్వారా నిందితులను గుర్తించడం చాలా సులభమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫింగర్ ప్రింట్ ఇన్ స్పెక్టర్లు రాజ్‌కుమార్, శ్రీధర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## 'పాలకుర్తి' అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**సీఎం రేవంత్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



అక్షర దర్బార్, తొర్రూరు : పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ... నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎండలు విపరీతంగా పెరగడంతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ ఝాన్సీ రెడ్డిలను ముఖ్యమంత్రి ఆప్యాయంగా పలకరించి మీరు బాగా తిరుగుతున్నారని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా ముఖ్యమంత్రి, మంత్రులను కలిసే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు తీసుకురావడంలో చురుగ్గా వ్యవహరిస్తున్నారని, పాలకుర్తికి మెరుగైన మౌలిక సదుపాయాలు తీసుకురావడంలో వారి కృషి అభినందనీయమని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

అక్షరదర్బార్, నూగూరువెంకటాపురం: మండలంలోని వీరభద్రవరం గ్రామంలో మూడు రోజుల క్రితం అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోవటంతో సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులుగా మారిన బంధ లక్ష్మి కుటుంబానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు మంచెర్ల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ యువ నాయకులు బట్ట నాగేందర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.ఐదు వేల ఆర్థిక సహాయంతో పాటు 25 కేజీల బియ్యం బస్తాను అందజేసి ఉదారత్వాన్ని చాటుకున్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడం పట్ల పలువురు దాతలను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సోలం సుధాకర్, కొక్కిరి రాజు, మంచెర్ల నాగరాజు, మంచర్ల రమేష్, బట్ట పురుషోత్తం, మాసాని నాగేశ్వర రావు, కుంట సంపత్, ధర్రాజు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణలు సామర్థ్యాన్ని పెంచుతాయి

- అధునాతన బోధన ఉపాధ్యాయుల లక్ష్యంగా ఉండాలి
- ఉపాధ్యాయులు 21వ శతాబ్దపు నైపుణ్యాలను కలిగి ఉండాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య
- ఉపాధ్యాయుల శిక్షణలను సందర్శించిన కలెక్టర్



అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ జిల్లాలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం సందర్శించి ఉపాధ్యాయులతో మమేకమయ్యారు. శిక్షణలు ఏ విధంగా జరుగుతున్నాయో జిల్లా విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వివిధ సబ్జెక్టులలో శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయుల సమావేశపు హాలులలోకి ప్రవేశించి ఉపాధ్యాయులతో ముచ్చటించారు. శిక్షణలు ఎలా ఉన్నాయి?, ఇంకా ఏమైనా నూతన పద్ధతులు, నూతన విషయాల పట్ల శిక్షణ అవసరం ఉందా? అని తెలుసుకున్నారు. ఉపాధ్యాయులందరూ అధునాతన బోధన పద్ధతులతో పాటు, 21వ శతాబ్దపు బోధన మెలకువలను కలిగి ఉండాలని, దానికోసం శిక్షణలు అవసరమని ఆమె తెలిపారు. ప్రభుత్వం బైలింగ్వల్ ద్విభాష పాఠ్యపుస్తకాలను అందిస్తుందని, వాటి అవసరం ఎలా ఉందని, ఉపయోగం ఎలా ఉందని ఆమె ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల్లో ఆంగ్లం నైపుణ్యాలు పెంచాలని, తరగతి గదిని డిజిటలైజ్ చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థుల ప్రవర్తనలను గమనించి, వారికి నైతిక విలువల పెంపు పట్ల అవగాహన కల్పించాలని, మార్గదర్శనం చేయాలని ఆమె తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడూ ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ను ఉపయోగించి బోధన చేయాలని, ఉపాధ్యాయులు బోధనోపకరణాలను వాడటం ద్వారా విద్యార్థుల అభ్యసనం సులువు అవుతుందని ఆమె తెలిపారు. గత మూడు రోజులుగా స్కిల్ స్టార్ కు ఇంటర్నేషనల్ పాఠశాలలో జరుగుతున్న శిక్షణలలో సుమారు 470 మంది ఉపాధ్యాయులు గణితం, ఆంగ్లం, సాంఘిక శాస్త్రం, ఉర్దూ ఉపాధ్యాయులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, మండల స్థాయి రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి వాసంతి, గుణాత్మక విద్య సమన్వయకులు ఏ శ్రీనివాస్, సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, సెంటర్ ఇన్చార్జిల, రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : aksharadarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915